






# శ్రీ జోగుళాంబా బాలబ్రహ్మేశ్వర స్వామి గ్రూప్ దేవస్థానములు

అలంపూర్ గ్రా., మం., మహబూబ్ నగర్ జిల్లా,
తెలంగాణ ప్రభుత్వం

పిన్ కోడ్ - 509 152 ఫోన్: 08502-241327

ఇమెయిల్ :- alampurjogulamba@gmail.com

# శ్రీ జోగుళాంబా బాలబ్రహ్మేశ్వర స్వామి గ్రూప్ దేవస్థానములు

అలంపూర్ గ్రా., మం., మహబూబ్ నగర్ జిల్లా

## స్థల పురాణము




## శ్రీ బాలబ్రహ్మేశ్వర స్వామి వారి వృత్తాంతము.

సృష్టి ఆరంభ వేళ పౌరాణిక కథానుసారము బ్రహ్మ గారు ఈశ్వరునిచే శపించబడతారు పశ్చాత్తాపముతో బ్రహ్మగారు శాప విమోచనమునకు సెలమివ్వమని ఈశ్వరుని కోరగా వారు భూలోకము నకు వెల్లి తపస్సు చేయమని, అందుకు అనువైన స్థలము ఆకాశవాణి సూచిస్తున్నదని తెలిపిరి. భూలోక ప్రయాణమైన బ్రహ్మ గారికి ఆకాశ వాణి తుంగభద్రానది ఎచట ఉత్తర ప్రవాహముగా ప్రవహించునో అట్టి ప్రాంతములో తపమాచరించమని సూచించినది. సూచన ప్రకారము బ్రహ్మగారు తపస్సు చేయగా వారి తపస్సుకు సంతృప్తి చెంది ఈశ్వరుడు ప్రత్యక్షమై బ్రహ్మ గారికి బ్రహ్మలోక ప్రాప్తి మరియు బ్రహ్మాండము పై తిరిగి ఆదిపత్యమును అనుగ్రహించిరి. బ్రహ్మతపస్సుకు మెచ్చి ఈశ్వరుడు ప్రత్యక్షమైనందులకు ఇక్కడి శివుడు బ్రహ్మేశ్వరుడైనాడు. ఈయన నవలింగ రూపమున తొమ్మిది లింగాలుగా ప్రకటితమైనారు. శ్రీ బాలబ్రహ్మేశ్వర లింగం ఔషదీ సంస్కారము గావింపబడి, రసయుక్తమైన పాదరస లింగము. ఈ తొమ్మిది లింగములే నవ బ్రహ్మేశ్వర లింగములు. ఇవియే నవబ్రహ్మ ఆలయములు.



# శ్రీ జోగుళాంబా అమ్మవారి వృత్తాంతము.

పౌరాణిక కథానుసారము సతీదేవి దక్ష ప్రజాపతి కుమార్తెగా జన్మించి శివుడిని వివాహమాడినది. తదుపరి దక్ష ప్రజాపతి తలపెట్టిన దక్ష యజ్ఞమునకు, పతియైన శివుడు వారించినా వినక తండ్రిగారు తల పెట్టిన యాగమునకు సతీదేవి వెళ్ళెను. సతీ దేవి రాకను గమనించిన దక్షుడు కూతురిని ఆహ్వానించక పోగా అవమానించెను. అవమానమును, బరించలేని సతీదేవి దుఃఖ:ముతో యాగాగ్నికి ఆహుతైనది. విషయాన్ని తెలుసుకొన్న ఈశ్వరుడు సతీదేవి కలేభరాన్ని తీసుకుని విరహంతో సృష్టి క్రమాన్ని కూడా మరచి ప్రళయ తాండవము చేసెను. పరిస్థితిని గమనించిన విష్ణుమూర్తి అమ్మవారిని పునరుజ్జీవింప తలంచెను. విష్ణుమూర్తి తన సుదర్శన చక్రముతో అమ్మవారి దేహాన్ని ఖండములుగా ఖండించెను. ఆ ఖండములు భూమిపై వివిధ ప్రదేశ ములలో పడెను. ఆ ఖండములు పడిన ప్రాంతములే అష్టాదశ శక్తి పీఠములు. ఈ విధముగా సతీదేవి పై పళ్ళ వరుస పడి జోగుళాంబగా అవతరించెను. ఆది శంకరులు ఈ క్షేత్రమును దర్శించి శ్రీ స్వామి అమ్మవార్లకు స్తోత్రములు చేసిరి. ఈ పౌరాణిక గాథ అష్టాదశ పురాణాంతర్గత స్కంద పురాణమున తెలుపబడినది.

## చారిత్రక అంశములు :-

ఈ అలంపురం ఆలయములు 7 వ శతాబ్దములోని బాదామీ చాళుఖ్య రాజైన 2వ పులకేశిచే నిర్మాణము ప్రారంభించబడి దాదాపు 2 శతాబ్దములు అదే వంశములోని వినయాదిత్య, విక్రమాదిత్య,విజయాదిత్య అను రాజులచే వరుసగా నిర్మాణములు పూర్తిగావింపబడినవి. దక్షిణాపత్య శిల్ప శోభిత నగరమైన మామిళ్ళ పురం (నేటి మహా బలిపురం) నుండి నిష్ణాతులైన శిల్పాచార్యులు వచ్చి ఆలయ నిర్మాణములు చేసిరి. ఈ ఆలయ నిర్మాణ రీతిని శిల్ప శాస్త్రమున “నాగర శిల్ప శైలి” అందురు. ఈ శైలి కాలానుగుణంగా ఉత్తర భారతమున ప్రభలినది. ఈ శిల్ప శైలి నిరాడంబర నిర్మాణ శైలి. ఈ శిల్పము నందు విగ్రహములు కూడా ద్రావిడ సాంప్రదాయమును కలగలిపి ఉండును.

నవ బ్రహ్మ ఆలయములు చూపరుల దృష్టిని ఇట్టే ఆకర్శించే రమణీయమైన నిరా డంబర శిల్ప శోభితమైన దివ్య నిర్మాణములు. నవబ్రహ్మేశ్వర ఆలయములను విహంగ వీక్షణం ద్వారా పరిశీలిస్తే ఎర్ర ఇసుక రాయిని శిల్పంగా మలచిన నాటి శిల్పుల చాతుర్యం ఎర్రటి ఎత్తైన కొండలవలె గోచరిస్తుంది. ఇట్టి ఈ ప్రాంతం నాడు చాళుక్య రాజ్య నైసర్గిక పటంలో విశేష ప్రాంతం.

## <u>ప్రాంతమును పరిపాలించిన వివిధ రాజ వంశములు :-</u>

| | | |
|---|---|---|
| బాదామీ చాళుక్యులు | - | 7 వ శతాబ్దం నుండి 9 వ శతాబ్దం వరకు |
| రాష్ట్ర కూటులు | - | 9 వ శతాబ్దం చివరి వరకు |
| తూర్పు చాళుక్యులు (కళ్యాణీ చాళుక్యులు) | - | 10 వ శతాబ్దం నుండి 11 వ శతాబ్దం వరకు |
| కాకతీయులు | - | 12 వ శతాబ్దం నుండి 13 వ శతాబ్దం వరకు |
| విజయనగర సామ్రాజ్యం | - | 14 వ శతాబ్దం నుండి 16 వ శతాబ్దం వరకు |
| వివిద సామంతులు | - | ఆసఫ్‌జాహీల కాలం వరకు. |





## <u>నవబ్రహ్మ ఆలయములు:-</u>

1. శ్రీ బాలబ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయము
2. శ్రీ కుమార బ్రహ్మ ఆలయము
3. శ్రీ అర్క బ్రహ్మ ఆలయము
4. శ్రీ వీర బ్రహ్మ ఆలయము
5. శ్రీ విశ్వ బ్రహ్మ ఆలయము
6. తారక బ్రహ్మ ఆలయము
7. గరుడ బ్రహ్మ ఆలయము
8. స్వర్గ బ్రహ్మ ఆలయము
9. పద్మ బ్రహ్మ ఆలయము



## శ్రీ జోగుళాంబా అమ్మవారి ఆలయ నిర్మాణము పున: ప్రతిష్ఠ :-

క్రీ॥శ॥ 1390వ దశకంలో శ్రీ అమ్మవారి ఆలయము బహుమనీ సుల్తానుల దండ యాత్ర సమయములో ధ్వసం చేయబడినది. నాటి గ్రామస్థులు మరియు దేవస్థాన పాలకులు శ్రీ అమ్మవారి మూల మూర్తిని శ్రీ స్వామి వారి ఆలయంలోకి తీసుకువెళ్ళి స్వామి వారి ఆలయంలో ని ఆగ్నేయ భాగంలో ఒక చిన్న గర్భాలయములో ప్రతిష్ఠించారు. నాటి నుండి అమ్మవారికి నిత్య కైంకర్యములు శ్రీ స్వామి వారి ఆలయములోనే నిర్వహించబడినవి.

శ్రీ జగద్గురు శంకరాచార్య చంద్రశేఖరేంద్ర సరస్వతి కంచికామకోటి పీఠాధిపతులు, శ్రీ మాణిఖ్య ప్రభు మహరాజ్, పీఠాధిపతులు శ్రీ మాణిఖ్య ప్రభు మహాసంస్థానము, శ్రీ జగద్గురు శంకరాచార్య చంద్రశేఖర భారతీ, పీఠాధిపతులు శ్రీ శృంగేరి శారదాపీఠము, శ్రీ హంపీ విరూపాక్ష, శ్రీ పుష్పగిరి పీఠాధిపతులు మరియు భక్తులు శ్రీ అమ్మవారిని యథా స్థానమున పున: ప్రతిష్ఠ చేసిన ప్రాంతము సుభిక్షితమై ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని అభిలాషించిరి.

దేవాదాయ-ధర్మాదాయ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పీఠాధిపతుల సూచన మరియు భక్తుల కోరిక మేరకు నూతన ఆలయమును నిర్మించుటకు నిర్ణయించి కేంద్ర ప్రభుత్వము ద్వారా అన్ని రకాల అనుమతులు తీసుకొని రాతితో పురాతన ఆలయమును పోలిన నూతన ఆలయమును నిర్మించదలచి, శ్రీ జగద్గురు శంకరాచార్య, శ్రీ జయేంద్ర సరస్వతి, శ్రీ విజయేంద్ర సరస్వతి స్వాముల (కంచి పీఠాధిపతులు) హస్తములతో తేది: 18 ఏప్రియల్ 2002 నాడు శంకుస్థాపన చేయించిరి. అనతి కాలములో దాదాపు 2 సం॥లలో ఆలయము నిర్మించబడినది. ఇట్టి ఈ ఆలయములో శ్రీ అమ్మవారి ప్రతిష్ఠ తేది:13 ఫిబ్రవరి 2005 న శ్రీ సచ్చిదానంద భారతి స్వామి, శ్రీ శృంగేరి శివగంగ పీఠాధిపతుల వారిచే నిర్వహించబడినది. ఇట్టి ఈ పున: ప్రతిష్ఠ కార్యక్రమము శ్రీ శృంగేరి శారదా పీఠాధిపతులైన శ్రీ భారతీ తీర్థస్వామి వారి ఆదేశాను సారము వారి ఆధ్వర్యములో ఈ కార్యక్రమము జయప్రదముగా నిర్వహించబడినది. నాటి నుండి శ్రీ అమ్మవారికి నిత్య కైంకర్యములు యథాస్థానమున, పున: నిర్మితమైన ఈ ఆలయము నందే జరుగుచున్నవి.

# ప్రధాన ఆలయములు మరియు అనుభంద ఆలయముల వివరములు

1. శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానము
2. శ్రీ జోగుళాంబా అమ్మవారి దేవస్థానము
3. శ్రీ జోగుళాంబా బాలబ్రహ్మేశ్వర స్వామి అన్నదాన సత్రము
4. శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానము
5. శ్రీ యోగా నారసింహ స్వామి దేవస్థానము
6. శ్రీ కంచికామాక్షమ్మ వారి దేవస్థానము
7. శ్రీ పాప వినాశనేశ్వర స్వామి దేవస్థానము

ప్రధాన ఆలయములందు, మరియు ఉప పరివార ఆలయములందు ఆగమోక్త విధానముగా నిత్య నైమిత్తిక కార్యక్రమములు జరుపబడుచున్నవి. ప్రతి నిత్యం శ్రీ జోగుళాంబా బాలబ్రహ్మేశ్వర స్వామి వార్ల ఉభయ ఆలయము లందు త్రికాల ఆరాధనలు, నివేదనలు,హారతులు, నిత్యంనిర్వహించబడుచున్నవి ఇవి కాక వార, పక్ష , మాస, వార్షిక ఉత్సవములు అత్యంత వైభవముగా ఆగవ రీతిన యజ్నయాగాది కృతువులతో నిర్వహించబడుచున్నవి.

శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి వారికి ప్రతి సం॥ మహా శివరాత్రి సందర్భమున 5 రోజులు ఉత్సవములు జరుగును. ఇందులో భాగంగా ధ్వజారోహణ మరియు అంకురార్పణతో కార్యక్రమాలు ప్రారంభమై అవబృద అనంతరం ధ్వజ అవరోహణతో కార్యక్రమములు పరిసమాప్తి అగును. ఈ 5 రోజులు ఏర్పాటు చేయబడిన యాగ శాల యందు ప్రధాన కలశారాధన, మండపారాధన, నిత్య హోమములు, బలిహరణలు వేదోక్తముగా ఆగమ బద్ధముగా జరుపుతూ శ్రీ స్వామి అమ్మవార్లను వివిధ వాహన సేవలపై వేంచేపు చేసి ఊరేగింతురు. ఇట్టి సమయములోనే శ్రీ స్వామి అమ్మవార్లకు రథోత్సవము కూడా ఎంతో వైభవంగా నిర్వహించడం పరిపాటి.

శ్రీ జోగుళాంబా అమ్మవారికి ప్రతి సం॥ శరన్నవరాత్రి ఉత్సవములు 9 దినములు ఘనంగా నిర్వహించబడును. ఇట్టి సమయములో వివిధ వాహన సేవలు, రథోత్సవము మరియు తెప్పోత్సవము కన్నుల పండువగా జరుగును. శ్రీ అమ్మవారి పున: ప్రతిష్ఠ అనంతరం అమ్మవారికి వార్షిక బ్రహ్మోత్సవములు అత్యంత వైభవంగా 5 రోజులు నిర్వహించబడుచున్నవి.

ఇంతే కాక దేవాస్థాన ఆధీనమున గల పరివార ఆలయములందు ఆ ఆలయ రీతిన ఉత్సవములు నిర్వహించడం ఇక్కడ పరిపాటి.

## శ్రీ జోగుళాంబా బాలబ్రహ్మేశ్వర స్వామి గ్రూప్ ఆలయములందు నిర్వహించు వివిధ పండుగలు

1. ఉగాది
2. శ్రీరామ నవమి
3. నరసింహ జయంతి:
4. హనుమజ్జయంతి:
5. వినాయక చవితి
6. శ్రీ కృష్ణాష్టమి:
7. శరన్నవరాత్రులు, దసరా.
8. చిలుకు ద్వాదశి, బృందావన పూజ
9. కృతికోత్సవము, జ్వాలా తోరణము
10. దీపావళి
11. ధనుర్మాసము
12. సంక్రాంతి
13. శ్రీ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవములు
14. రథ సప్తమి
15. మహా శివరాత్రి
16. శ్రీ జోగుళాంబా బాల బ్రహ్మేశ్వర స్వామి అన్నదాన సత్ర స్థాపకులైన శ్రీ గంద్రకోట స్వామి వారి ఆరాధన మహోత్సవము ప్రతి సం॥ పుష్య బ॥ తదియ నాడు నిర్వహించబడును.

### *ఉభయ ఆలయముల దర్శన వేళలు :-*

| | |
|---|---|
| శ్రీ స్వామి వారి దర్శన వేళలు: | ఉదయం గం॥6-00 నుండి మ॥ 1-00 వరకు |
| | మ॥ గం॥ 2-00 నుండి రాత్రి గం॥ 8-30ని వరకు |
| శ్రీ జోగుళాంబా అమ్మవారి దర్శన వేళలు: | ఉదయం గం॥7-00 నుండి మ॥ గం॥1-00 వరకు |
| | మ॥ గం॥ 2-00 నుండి రాత్రి గం॥ 8-30ని వరకు |

(మద్యాహ్నం గం॥ 1-00 నుండి 2-00 వరకు విరామ సమయం)

## దేవస్థాన పరిపాలనా అంశములు :-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, దేవాదాయ-ధర్మాదాయ శాఖ, హైదరాబాద్ వారి ఆధీనమున ఆలయములు నిర్వహించబడుచున్నవి. 6 (a) (ii) J2/11232/ 08, Dt. 09-08-2008 ప్రకారము పబ్లిష్ అయినది. ప్రభుత్వము, దేవాదాయశాఖకు సంబంధించిన అధికారిని పరిపాలనాధికారిగా, కార్యనిర్వహణాధికారిని నియమించి నిర్వహణా భాధ్యతలు అప్పగించినది.

ఈ ఆలయముల సముదాయములు భారత ప్రభుత్వముచే సంరక్షిత కట్టడములుగా, అంతర్జాతీయ నిర్మాణ కట్టడములుగా, ప్రకటించబడి కేంద్ర ప్రభుత్వ పురావస్తు శాఖ వారి ఆధీనమున కలవు. ఇట్టి ఈ ప్రాంతమును నిర్మాణ నిషిద్ధ ప్రాంతముగా తమ గెజిట్ నందు ప్రకటించడమైనది.

## దేవస్థాన పరిపాలనాధికారి :-

**శ్రీ యన్. గురురాజ గారు** , కార్యనిర్వహణాధికారిగా తేది 11 జూలై 2011 నాటి నుండి కొనసాగుచున్నారు.

# సంక్షిప్త సమాచారము

### వ్యవసాయ భూముల వివరములు :-

| క్రమ సంఖ్య | దేవస్థానము వివరములు | మొత్తము ఎకరములు ఎ. గుం. |
|---|---|---|
| 1 | శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానము | 428-36 |
| 2 | భజంత్రి ఇనామ్ భూములు | 56-25 |
| 3 | దేవస్థాన ప్రాంగణము | 9-9 |
| | మొత్తము :- | 498-35 |

### ఫిక్స్‌డ్ డిపాజిట్లు : -

| వివరములు | ఫిక్స్‌డ్ డిపాజిట్ మొత్తము | మెచ్యూరిటీ మొత్తము |
|---|---|---|
| నగదు డిపాజిట్ | 1,97,43,952.00 | 2,40,22,911.00 |

# సేవా టికెట్ల వివరములు

## శ్రీ స్వామి వారి సేవా టికెట్లు

| | | |
|---|---|---|
| 1. | అష్టోత్తర అర్చన | 20-00 |
| 2. | అభిషేకము | 200-00 |
| 3. | నవగ్రహ పూజ | 100-00 |
| 4. | రేణుకాదేవి పూజ | 200-00 |
| 5. | ఏకాదశ రుద్రాభిషేకము | 1000-00 |
| 6. | మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము | 1500-00 |
| 7. | మహానివేదన | 250-00 |
| 8. | తలనీలాలు | 10-00 |
| 9. | రుద్రహెూమము | 516-00 |
| 10. | శాశ్వత అష్టోత్తరార్చన (సం॥లో ఒక్కరోజు) | 1116-00 |
| 11. | శాశ్వత అభిషేకము (సం॥లో ఒక్కరోజు) | 1116-00 |
| 12. | కళ్యాణం | 1000-00 |
| 13. | శాశ్వత అన్నదానము (సం॥లో ఒక్కరికి) | 1516-00 |
| 14. | శాశ్వత అన్నదానము (సం॥లో 10 మందికి) | 5116-00 |

## శ్రీ జోగుళాంబా అమ్మ వారి సేవా టికెట్లు

| | | |
|---|---|---|
| 15. | కుంకుమార్చన | 50-00 |
| 16. | త్రిషతి అర్చన | 300-00 |
| 17. | ఖడ్గమాల | 200-00 |
| 18. | సహస్ర నామార్చన | 216-00 |
| 19. | జంభీర ఫలార్చన | 150-00 |
| 20. | శుక్రవార విశేష పూజ | 150-00 |
| 21. | చండీహెూమము | 750-00 |
| 22. | మాస కుంకుమార్చన | 1200-00 |
| 23. | ద్విచక్ర వాహన పూజ | 50-00 |
| 24. | త్రిచక్ర వాహన పూజ | 75-00 |
| 25. | చతుర్ చక్ర వాహన పూజ | 100-00 |
| 26. | శాశ్వత కుంకుమార్చన (సం॥లో ఒక్క రోజు) | 1116-00 |

## ఆర్జిత ప్రసాదములు

| | | |
|---|---|---|
| 27. | లడ్డు | 10-00 |
| 28. | పులిహెూర | 10-00 |
| 29. | వడ | 10-00 |
| 30. | క్యారీబ్యాగ్స్ | 02-00 |

## నిత్యాన్నదానము

ఈ దేవాలయము నందు ప్రతి నిత్యము భక్తుల సౌకర్యార్థమై నిత్యాన్నదానము జరుగు చున్నది. ఈ నిత్యాన్నదానము సందర్భానుసారము విశేష దినములలో(పండుగ దినములలో), ఉత్సవముల సమయములో కూడా నిర్వహించబడుచున్నది. ఉభయ ఆలయములందు త్రికాల మహామంగళ హారతి అనంతరము 3 పర్యాయములు ఉచిత ప్రసాద వితరణ గావింపబడు చున్నది.

ఉత్సవాది కార్యక్రమముల సమయములలో మరియు భక్తుల రద్దీ సమయములో భక్తుల సౌకర్యార్థమై అన్న ప్రసాద వితరణ, మంచినీటి సదుపాయం, చలువపందిళ్ళ సదుపాయం, శౌచాలయ సదుపాయం, ఆరోగ్య సమస్యలకై ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు మరియు భక్తుల మనోల్లాసానికై సాంస్కృతిక సేవా కార్యక్రమాలు పలు స్వచ్ఛంద సేవా సంస్థల సహకారముతో దేవస్థానము నిర్వహించుచున్నది.

## కృష్ణా పుష్కరములు – 2016

అలంపూరం క్షేత్రము తుంగభద్రానదీ తీరమున వెలసిన క్షేత్రము. ఈ క్షేత్రమునకు అతి సమీపములో దాదాపు 4 కి.మీ. దూరములో తుంగభద్రానది కృష్ణానదిలో సంగమిస్తున్నది. ఈ క్షేత్రమునకు సంగమ క్షేత్రమని పేరు. శ్రీశైలం జలాశయం నిర్మాణం నీటి ముంపులో కూడలి సంగమేశ్వరం గ్రామం పూర్తిగా ముంపునకు గురైనది. ఇక్కడ వెలసిన శ్రీ కూడలి సంగమేశ్వర స్వామి ఆలయమును విడదీసి యథాతథంగా ఈ అలంపురం క్షేత్రమునందు పున:నిర్మాణము చేయడం జరిగినది. జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టంతో నిండిన, నిలువ నిలిచిన కృష్ణానది నీరు అలంపురం ప్రాంతమంతా నిలిచి యుండును.


2016 ఆగష్టు నెలలో రానున్న కృష్ణా పుష్కరాల సమయములో పుష్కర స్నానము చేయు భక్తులు అధిక సంఖ్యాకులు ఈ అలంపురం క్షేత్రమును కూడా దర్శించి ఆలయ పరిసరాలలో గల నది యందు పుణ్య పుష్కర స్నానాలు ఆచరిస్తారు. కారణం ఈ తుంగభద్రా నీటిలో కృష్ణానది నీరు కూడా మిలితమై ఉంటుంది. గత 2004 సం॥లో వచ్చిన కృష్ణాపుష్కరముల సమయములో నాటి ప్రభుత్వం ఈ తుంగభద్రానది పై దాదాపు 1.5 కోట్లతో పుష్కర ఘాట్ నిర్మించినది. ప్రభుత్వం మరియు దేవాదాయ శాఖ అంచనాలకు మించిన భక్తులు పుష్కర ప్రారంభములో రోజుకు 70 వేల మందితో మొదలై లక్షలాదిగా విచ్చేసి పుష్కర స్నానాలు ఆచరించారు.

ఈ కృష్ణా పుష్కరముల సందర్భంగా అలంపూరు గ్రామమునకు అతి సమీపంలో రెండు


1) క్యాతూరు గ్రామము నందు
2) గొందిమల్ల గ్రామము నందు

నూతనముగా పుష్కర ఘాట్‌లను ఏర్పాటు చేయడం జరిగినది.

**<u>క్యాతూరు గ్రా॥ పుష్కర ఘాట్ రూట్ మ్యాప్</u>**



**గొందిమల్ల గ్రా॥ పుష్కర ఘాట్ రూట్ మ్యాప్**



గత 2004 సం॥ వచ్చిన కృష్ణా పుష్కరముల లాగే ఈ 2016 సం॥ ఆగష్టు నెల నందు రానున్న కృష్ణా పుష్కరములకు కూడా అలంపూరు గ్రామమునకు అతి సమీపములో పైన కనబరచిన ఈ రెండు పుష్కరఘాట్ ల నందు ప్రతి రోజు లక్షలాది మంది భక్తులు పుణ్య స్నానము ఆచరించి శ్రీ జోగుళాంబా బాలబ్రహ్మేశ్వర స్వామి వార్ల దర్శనార్థమై విచ్చేయుదురు.

**<u>భక్తుల సౌకర్యార్థమై ఏర్పాటు చేయబడిన పలు కార్యక్రమములు:-</u>**

1) దర్శనములకు అసౌకర్యము కలుగకుండా క్యూలైన్ల ఏర్పాటు.
2) ఆలయ పరిసరాలలోమరియు క్యూలైన్ల నందు చలువ పందిల్లు (పెండల్స్) ఏర్పాటు,
3) మంచినీటి సౌకర్యము,
4) శౌచాలయముల ఏర్పాటు,
5) అంటువ్యాదులు ప్రబలకుండా పారిశుద్య కార్యక్రమములు,
6) భక్తులందరికీ ప్రసాదములు అందే విధముగా ప్రసాదం కౌంటర్ల ఏర్పాటు,
7) నిత్యాన్నదాన కార్యక్రమము.
8) సాంస్కృతిక కార్యక్రమములు
9) భక్తుల సౌకర్యార్థమై 10 గదుల వసతి గృహము నిర్మాణము.

ఈ కృష్ణా పుష్కరముల సందర్భంగా భక్తులకు ఏలాంటి అసౌకర్యములు కలుగకుండా పై తెలిపిన సౌకర్యములను ఏర్పాటు చేయడం జరిగినది.

<u>శ్రీ స్వామి వారి, అమ్మవారి సేవలో...</u>

**శ్రీ యన్.గురురాజ**
కార్యనిర్వహణాధికారి